సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం । 15 । అక్టోబర్ । 2026



సోమశిలలో 19.499 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో 19.499 టీఎంసీలు ఉన్నాయి. 374 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. పెన్నార్ డెల్టాకు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నారు.

బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రా)	రూ.1,50,680
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.13,551
3శాతం జీఎస్టీతో	రూ.13,958
సవర (8గ్రా)	రూ.1,11,664

గరిష్టం/కనిష్టం
30.6 /27.6

వాతావరణం

జిల్లా వ్యాప్తంగా గురువారం ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉంటుంది. గాలిలో తేమ 85 శాతంగా బుధవారం నమోదైంది.

న్యూస్‌రీల్

కాకాణితో బొమ్మిరెడ్డి భేటీ

నెల్లూరురూరల్: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ఇరువురు చర్చించారు.

కశ్మీర్ మారథాన్-2026కు క్రీడాకారులకు ఆహ్వానం

నెల్లూరు (టౌన్): ఫిట్‌నెస్, స్పోర్ట్స్ టూరిజం, యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్దేశంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం శ్రీనగర్‌లో ఈ నెల 25న నిర్వహిస్తున్న మూడో ఎడిషన్ కశ్మీర్ మారథాన్–2026 పోటీలకు క్రీడాకారులను ఆహ్వానిస్తోందని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం పాండురంగారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మారథాన్ విభిన్న రాష్ట్రాల క్రీడాకారుల భాగస్వామ్యంతో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ స్ఫూర్తిని చాటి చెప్పడమే కాకుండా క్రీడాకారుల మధ్య పరస్పర సత్సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. ఇందులో వివిధ విభాగాల్లో మొత్తం 56 బహుమతులను అందజేయనున్నారని తెలిపారు. మారథాన్ విజేతగా నిలిచిన (పురుషులు, మహిళలకు విడివిడిగా) రూ.25 లక్షలు, హాఫ్ మారథాన్ విజేతలకు రూ.15 లక్షలు నగదు బహుమతులు అందజేస్తారని చెప్పారు. జిల్లాలోని అన్ని స్పోర్ట్స్ అసోసియేషన్లు, అఫిలియేటెడ్ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్స్, కోచ్‌లు, అథ్లెటిక్స్, క్లబ్స్, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కోసం https:// kashirmarathon.jk.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో 184 ఉపాధ్యాయ పోస్టులు

నెల్లూరు (టౌన్): కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌ను మంగళవారం అర్ధరాత్రి హడావుడిగా విడుదల చేసింది. జిల్లాలో వివిధ విభాగాల్లో మొత్తం 184 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ఉన్నట్లు అధికారులు లెక్కలు చూపారు. జిల్లా వ్యాప్తంగా 100 సెకండరీ గ్రేడ్ టీచర్లు, 65 స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్లు 8, సెకండరీ గ్రేడ్ టీచర్లు 11 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

జెడ్పీ సీఈఓ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(పొగతోట): జిల్లా పరిషత్ నూతన సీఈఓగా ఎస్ మధుసూదన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ హిమాన్షుశుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా నూతన సీఈఓను డిప్యూటీ సీఈఓ బ్రహ్మయ్య, జెడ్పీ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఎన్నికల నిర్వహణపై సమీక్ష

నూతన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ మధుసూదన్ స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విషయాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని ఓటర్ల సంఖ్య, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక కేంద్రాలు, ఎన్నికల సామగ్రి తదితర అంశాలపై చర్చించారు.

అలివి వలలతో చేపలు వేటాడితే చర్యలు

జాలర్లతో మాట్లాడుతున్న జేడీ లక్ష్మణరావు

సోమశిల: సోమశిల జలాశయంలో అలివి వలలతో చేపలను వేటాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు హెచ్చరించారు. సోమశిల జలాశయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. జలాశయంలో చేపల వేట సాగించే జాలర్లతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన స్థానిక మత్స్యకారులు మాత్రమే సంప్రదాయ వలలతో వేట సాగించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి స్థానికేతరులు, అలివి వలలతో వేట సాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎఫ్‌డీఓ సురేష్ బాబు ఉన్నారు.

పుర, పరిషత్ పోరు షురూ

మోగిన ఎన్నికల నగారా

- నెల్లూరు కార్పొరేషన్, బుచ్చి, ఆత్మకూరు మున్సిపాలిటీలకు ఎన్నికలు
- కావలి, గూడూరు మున్సిపాలిటీలు, అల్లూరు నగర పంచాయతీకి బ్రేక్
- ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్ల స్వీకరణ
- 21న నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల జాబితా ప్రచురణ
- 29న పోలింగ్.. 30న ఓట్ల లెక్కింపు

నెల్లూరు (బారకాసు): పుర పోరుకు తెరలేసింది. జిల్లాలోని నెల్లూరు నగరపాలక సంస్థతో పాటు బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. కావలి, గూడూరు మున్సిపాలిటీలు, అల్లూరు నగర పంచాయతీలకు సంబంధించి ఎన్నికలకు బ్రేక్ పడింది. వాటికి సంబంధించిన విలీన గ్రామాల సమగ్ర ప్రక్రియను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ప్రస్తుతానికి ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది.

ఎన్నికల షెడ్యూల్ ఇలా..

16వ తేదీ ఉదయం 11 నుంచి 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 19న ఉదయం 11 నుంచి నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 21న మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురించనున్నారు. 28న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. రీపోల్స్ ఏమైనా ఉంటే 29వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. 30వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

వైఎస్సార్‌సీపీలో ఉత్సాహం.. కూటమిలో కుమ్ములాటలు

నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీకి వైఎస్సార్‌సీపీ సర్వసన్నద్ధమైంది. మేయర్ స్థానానికి ముందుగానే వైఎస్సార్‌సీపీ తరఫున ఆనం విజయకుమార్‌రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఆ పార్టీలో ఉత్సాహం కనిపిస్తోంది. డివిజన్ల అభ్యర్థుల సమీకరణాల్లో ఆ పార్టీ నేతలు తలమునకలై ఉండగా, కూటమి నుంచి ఇప్పటి వరకు తమ మేయర్ అభ్యర్థి ఎవరనేది నిర్ణయించుకోలేక మల్లగుల్లాలు పడుతున్నారు. కూటమి తరఫున పోటీ చేసేందుకు కొందరి పేర్లు తెరపైకి వచ్చాయి. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌యాదవ్, టీడీపీ నేత కోడూరు కమలాకర్ రెడ్డి, మంత్రి నారాయణ కుమార్తె షరిణి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ్ముడు గిరిధర్‌రెడ్డి పేర్లు వినిపించాయి. తాజాగా బీజేపీ నుంచి పీ సురేంద్రరెడ్డి మేయర్ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం ఉందని ఆ పార్టీ నుంచి సంకేతాలు రావడంతో అభ్యర్థిత్వంపై పీఠముడి పడినట్లు తెలుస్తోంది. ఎవరికి వారు తమ ప్రతిపాదన మేరకు అభ్యర్థిని ప్రకటించుకునేందుకు ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్నారు. కార్పొరేషన్‌లో మొత్తం 72 డివిజన్లు ఉండగా, రూరల్ నియోజకవర్గంలోని 36 వార్డుల్లోని సింహభాగం వార్డులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి దాదాపుగా అభ్యర్థులను ఖరారు చేసినట్లుగా సమాచారం. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 36 వార్డులకు మంత్రి నారాయణ ఇప్పటి వరకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయలేదు. వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన సింహభాగం కార్పొరేటర్లలో అరకొర మందికి మాత్రమే ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించనుందని తెలుస్తోంది. పార్టీ మారిన వారిలో అధిక మందికి టికెట్ దక్కే అవకాశం కనిపించడం లేదు. టీడీపీలో చేరిన వారికి మంత్రి నారాయణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తారా.. లేదా అనే విషయం చెప్పకుండా నాన్చుతూ ఉండడంపై వారంతా మండి పడుతున్నారు. చివరకు వారంతా ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ దఫా కార్పొరేషన్ ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి.

పల్లెకు షెడ్యూల్ విడుదల

స్థానిక సంస్థల ఎన్నికల పోరు మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను బుధవారం అధికారికంగా ప్రకటించింది. జిల్లాలోని నెల్లూరు కార్పొరేషన్‌తోపాటు బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. విలీన గ్రామాల సమస్య కారణంగా కావలి, గూడూరు మున్సిపాలిటీలతో పాటు అల్లూరు నగర పంచాయతీల్లో ఎన్నికలకు బ్రేక్ పడ్డాయి. జిల్లా పరిషత్‌కు సంబంధించి జెడ్పీ చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

- 19న ఎన్నికల నోటిఫికేషన్
- 23 వరకు నామినేషన్ల గడువు
- 24న పరిశీలన.. 27న ఉపసంహరణ
- నవంబర్ 3న పోలింగ్.. 5న ఓట్ల లెక్కింపు
- జిల్లాలో 35 జెడ్పీటీసీ, 35 ఎంపీపీ, 440 ఎంపీటీసీ, 700 సర్పంచ్, 6,668 వార్డు స్థానాలకు ఎన్నికలు
- 12.85 లక్షల మంది ఓటర్లు
- మహిళా ఓటర్లు 6,56,418, పురుషులు 6,29,342
- అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా జిల్లా యంత్రాంగం
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



నెల్లూరు(పొగతోట): పల్లెపోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో జిల్లాలో బుధవారం నుంచే ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. స్థానిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. 35 జెడ్పీటీసీ, 35 ఎంపీపీ, 440 ఎంపీటీసీ, 700 సర్పంచ్, 6,668 వార్డు స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసింది. జిల్లా పరిషత్‌ను జనరల్‌కు కేటాయించారు. 35 జెడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలను నాలుగు ఎస్టీ, ఎనిమిది ఎస్సీ, ఐదు బీసీ, 18 జనరల్‌కు కేటాయించారు. ఇందులో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించారు.

19న నోటిఫికేషన్

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 19న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల కానుంది. 23 వరకు నామినేషన్ల గడువు, 24న పరిశీలన, 27న ఉపసంహరణ, నవంబర్ 3న పోలింగ్ జరగనుంది. 5న ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సంబంధించి ఒకే దశలో పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి దశ, 29న రెండో దశ, డిసెంబర్ 2న మూడో దశ ఎన్నికల నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రి అందుబాటులో ఉంది. గత నెలలోనే బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఎన్నికల సామగ్రి జిల్లాకు చేరుకున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా బ్యాలెట్ పేపర్లు సిద్ధం చేయనున్నారు. పోలింగ్‌కు పింక్, వైట్ పేపర్లు వినియోగించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలో మాస్టర్ ట్రైనర్లకు ఇవ్వనున్నారు. అనంతరం మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రణాళికాత్మకంగా ఎన్నికల ప్రక్రియ

జిల్లా వ్యాప్తంగా 12,85,840 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 6,29,342, మహిళలు 6,56,418 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్టీ ఓటర్లు 1,57,603, ఎస్సీ ఓటర్లు 2,86,110, బీసీ ఓటర్లు 5,31,327 మంది ఉన్నారు. ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గతంలో గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. ఎక్కడైనా అల్లర్లు చేసిన, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలని సూచిస్తున్నారు.

ఎంపీపీల రిజర్వేషన్లు ఖరారు

నెల్లూరు(పొగతోట): జిల్లాలోని 35 మండలాలకు సంబంధించి ఎంపీపీల రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇందులో నాలుగు స్థానాలు ఎస్టీలకు కేటాయిస్తే..2 జనరల్, 2 మహిళలకు రిజర్వ్ చేశారు. ఎస్సీలకు 8 స్థానాలు కేటాయించగా అందులో 4 జనరల్, 4 మహిళలకు రిజర్వ్ చేశారు. ఐదు స్థానాలను బీసీలకు కేటాయించగా..3 జనరల్, 2 మహిళలకు రిజర్వ్ చేశారు. 18 అన్‌రిజర్వ్‌డ్ స్థానాల్లో 9 జనరల్, 9 మహిళలకు కేటాయించారు. కొడవలూరు, కోవూరు ఎస్టీ (జనరల్), నెల్లూరు రూరల్, కోట ఎస్టీ (మహిళ), సైదాపురం, కొండాపురం, చిల్లకూరు, అనంతసాగరం ఎస్సీ (జనరల్), బుచ్చిరెడ్డిపాళెం, టీపీగూడూరు, ఆత్మకూరు, రాపూరు ఎస్సీ (మహిళ), విడవలూరు, కావలి, ఉదయగిరి బీసీ (జనరల్), సంగం, ఇందుకూరుపేట బీసీ (మహిళ), వెంకటాచలం, సీతారామపురం, కలిగిరి, కలువాయి, వరికుంటపాడు, అనుమసముద్రంపేట, చేజర్ల, ముత్తుకూరు, వింజమూరు అన్‌రిజర్వ్‌డ్(జనరల్), మనుబోలు, బోగోలు, గూడూరు, పొదలకూరు, జలదంకి, దగదర్తి, అల్లూరు, దుత్తలూరు, మర్రిపాడు అన్‌రిజర్వ్‌డ్(మహిళ)కు కేటాయించారు.

యువకుడ్ని బలిగొన్న ఇసుక ట్రాక్టర్

ఘటనా స్థలంలో అశోక్ మృతదేహం

విడవలూరు: కూరగాయలు తీసుకుని బైక్‌పై ఇంటికి వెళ్తున్న యువకుడ్ని ఇసుక ట్రాక్టర్ బలిగొంది. ఈ విషాదకర ఘటన రామతీర్థంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు..కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన యల్లంగారి అశోక్ (18) విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెంలోని తన బంధువుల రొయ్యల గుంతల వద్ద కాపలాదారుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి బైక్‌పై రామతీర్థం వచ్చి కూరగాయలు తీసుకుని తిరిగి గుంతల వద్దకు వెళ్తున్న క్రమంలో గాజులమ్మ గుడి సమీపంలో బైక్‌ను ఎదురుగా వేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ వాహనాన్ని వదిలి పరారయ్యాడు. అటుగా వెళ్తున్న వారు ప్రమాదాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై ఉప్పు సాయి కళ్యాణ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- వైఎస్సార్‌సీపీపై ప్రజలకు నమ్మకం
- చంద్రబాబు పాలనపై తీవ్రవ్యతిరేకత
- ప్రతిపక్ష నేతలను పోలీసులు వేధిస్తున్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు(పొదలకూరు) : 'వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, చంద్రబాబు పాలనను బేరీజు వేసుకుంటున్న ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.స్థానిక పోరుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలి.కష్టపడితే విజయం మనదే' అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరుతో పాటు వెంకటాచలం మండలం సరస్వతీనగర్‌లో బుధవారం కాకాణి పర్యటించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలు సంక్షేమ ఫలాలు అనుభవించారని, చంద్రబాబు వాటిని ప్రస్తుతం అందివ్వలేకపోతున్నారని విమర్శించారు. కూటమి పాలనలో గ్రామాలకు వెళితే అవినీతి, అక్రమాలు తప్పించి అభివృద్ధి జాడ ఎక్కడా కనిపించడం లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో పరువు నిలుపుకొనేందుకు ఏదోక రకంగా విజయం సాధించాలని చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. అధికార పార్టీ సూచనలతో ప్రతిపక్ష నాయకులకు పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయని, బైండోవర్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలి

ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని కాకాణి కోరారు. ఇదే అంశంపై కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. అడ్డగోలుగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తిరగబడతారని, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలన ధర్మబద్ధంగా సాగడం లేదని, భయభ్రాంతులకు గురిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. కాకాణి వెంట నాయకులు నెల్లూరు శివప్రసాద్, మందల వెంకటశేషయ్య తదితరులు ఉన్నారు.

ఆ మూడు పురాల్లో అనిశ్చితి

- కావలి, గూడూరు మున్సిపాలిటీలు, అల్లూరు నగర పంచాయతీ ఎన్నికలకు బ్రేక్
- పంచాయతీల విలీనంపై సుప్రీంకోర్టు నోటీసులు
- ఈ దఫా కూడా ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కాని పరిస్థితి

గూడూరు పురపాలక కార్యాలయం

అల్లూరు నగర పంచాయతీ కార్యాలయం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు/గూడూరు: జిల్లాలో కావలి, గూడూరు మున్సిపాలిటీలతోపాటు అల్లూరు నగర పంచాయతీల ఎన్నికల ప్రక్రియపై అనిశ్చితి నెలకొంది. 2020లో మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుపక్కల గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ ప్రకటించింది. అయితే అప్పట్లో ఈ విలీనాల ప్రక్రియలను వ్యతిరేకిస్తూ కొన్ని పంచాయతీలు హైకోర్టును ఆశ్రయించడంతో గత ఐదేళ్లుగా ఎన్నికల జరగక పాలకవర్గాలు లేక ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగింది. తాజాగా ఈ వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేయడంతో ఎన్నికలకు మార్గం సుగమం అయిందనుకున్న తరుణంలో సుప్రీంకోర్టుకు వెళ్లడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. ఈ దఫా కూడా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. పట్టణాభివృద్ధిని కాంక్షిస్తూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కావలి మున్సిపాలిటీని విస్తరిస్తూ.. మద్దూరుపాడు, ముసునూరు, చౌదరిపాళెం, బుడమగుంట పంచాయతీలను విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. గూడూరు పరిధిని విస్తరించేందుకు నెల్లటూరు, చెన్నూరు, దివిపాళెం, చిల్లకూరు, పోటుపాళెం, పురిటిపాళెం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మేజర్ పంచాయతీగా ఉన్న అల్లూరును నగర పంచాయతీగా స్థాయిని పెంచుతూ సింగపేట, నార్తు మోపూరులను ఇందులో విలీనం చేసింది.

రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన

నోటీసులు లేకుండా విలీనం చెల్లదని, చట్టంలో షోకాజ్ నోటీసులు ఇచ్చే నిబంధన అమల్లో ఉండగా, కేవలం సవరణ చట్టం ద్వారా నోటీసు ఇచ్చినట్లుగా పరిగణించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, పిటీషనర్లు గూడూరు మున్సిపాలిటీకి సంబంధించి నందవరం కృష్ణవేణి, ఎద్దుల సుబ్బారెడ్డి, చల్లా కన్నయ్య తమ వాదనలు వినిపించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 క్యూ ప్రకారం గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా మార్చేటప్పుడు జనాభా సాంద్రత, వ్యవసాయేతర ఉపాధి, స్థానిక ఆదాయం వంటి అంశాలను తప్పని సరిగా పరిగణలోకి తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో అవేవి పరిశీలంచకుండా చట్ట సవరణ ద్వారా విలీనం చేయడం రాజ్యాంగ విరుద్ధమని పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఆర్.రఘునందన్‌రావు, వెంకటరఘువంశీ వాదించారు. విలీన ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందంటూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటీషన్‌ను జస్టిస్ పీఎస్‌నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించి రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

హోదా వచ్చినా.. ఎన్ని'కలే'

జిల్లాలో అల్లూరుకు ఒక చరిత్ర ఉంది. 2009 వరకు అల్లూరు నియోజకవర్గ కేంద్రంగా భాసిల్లింది. మేజర్ పంచాయతీగా ఉన్న అల్లూరును నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సమీపంలో ఉన్న సింగపేట, నార్తుమోపూరు పంచాయతీలను విలీనం చేస్తూ 2020 డిసెంబర్ 30న గవర్నర్ ఆర్డినెన్స్ నంబర్-17తో గెజిట్ ప్రకటించారు. అయితే తొలిసారిగా మున్సిపాలిటీ హోదా లభించి పాలకవర్గంలో సర్పంచ్ స్థాయి నుంచి చైర్మన్, వార్డు సభ్యుల నుంచి కౌన్సిలర్ స్థాయిలో తొలిసారి ఎన్నికలు జరుగుతాయని అందరూ భావించిన తరుణంలో 2021లో నార్త్ మోపూరుకు చెందిన టీడీపీ నేత నెల్లూరు నిరంజన్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి నార్తు మోపూరును అల్లూరు నగర పంచాయతీలో విలీనం చేయొద్దని కోర్టును ఆశ్రయిండంతో నగర పంచాయతీ ఎన్నికలకు బ్రేక్ పడింది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి నార్తుమోపూరును పంచాయతీగానే ఉంచుతామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కోర్టులో కేసు విత్‌డ్రా చేసుకుంటేనే సాధ్యమవుతుందని చెప్పడంతో ఆ విధంగా కేసును వాపస్ తీసుకున్నారు. ఈ క్రమంలో హైకోర్టు కేసులు కొట్టేయడం, ఎన్నికలు షురూ అని అందరూ భావించారు. అయితే ప్రక్రియ ప్రారంభమైన తరుణంలో చివరి క్షణంలో ఎన్నికల నోటిఫికేషన్ నిలిచిపోవడంతో అనిశ్చితి నెలకొంది.

అమ్మరూపం దేదీప్యమానం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నెల్లూరులో వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం వివిధ రూపాల్లో అలంకరించిన జగజ్జననిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

గజలక్ష్మి అలంకరణలో ఆదిలక్ష్మి అమ్మవారు

శ్రీ అన్నపూర్ణ అలంకారం
అన్నపూర్ణాదేవి అలంకరణలో రాజరాజేశ్వరి

శ్రీభవాని అమ్మవారి అలంకారము
భవానీ అలంకరణలో ఇరుకళల పరమేశ్వరి


కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గాజులతో రాజరాజేశ్వరిగా అలంకరణ

మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అన్నపూర్ణాదేవి అలంకారం

చిన్న అలవాటు.. పెద్ద రక్షణ

- మన చేతులు.. మన భవిష్యత్
- 20 సెకన్ల అలవాటుతో ఆరోగ్యానికి భరోసా

నేడు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

GLOBAL
HANDWASHING
DAY

నెల్లూరు (అర్బన్): చేతులు కడుక్కోవడం చిన్నపనే కదా అని నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే ఈ చిన్న అలవాటే అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. కరోనా మహమ్మారి చేతుల పరిశుభ్రత ప్రాధాన్యాన్ని గుర్తుచేసింది. అయితే ఆ తర్వాత చాలామంది ఈ అలవాటును నిర్లక్ష్యం చేస్తున్నారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల బాక్టీరియా, వైరస్‌ల ద్వారా వ్యాపించే పలు ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది అక్టోబర్ 15వ తేదీన నిర్వహించే ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే)గా ప్రకటించింది. జిల్లాలో వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి.

ఎంతో కీలకం

వివిధ వస్తువులను తాకినప్పుడు వాటిపై ఉండే సూక్ష్మక్రిములు చేతులకు అంటుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత చేతులతో కళ్లు, ముక్కు, నోటిని తాకడం లేదా ఆహారం తీసుకోవడం ద్వారా అవి శరీరంలోకి ప్రవేశించవచ్చు. కేవలం నీటితో చేతులను అరకొరగా కడగడం కంటే సబ్బుతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రం చేసుకోవడం మంచిది. అరచేతులు, చేతుల వెనుకభాగం, వేళ్ల మధ్య, గోళ్ల కింద భాగాలను రుద్ది కడగాలి. అనంతరం శుభ్రమైన నీటితో కడిగి శుభ్రమైన వస్త్రంతో తుడుచుకోవాలి.

పలు వ్యాధుల నుంచి రక్షణ

చేతుల పరిశుభ్రత పాటించడం వల్ల డయేరియా, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి చిన్నప్పటి నుంచే సబ్బుతో చేతులు కడుక్కునే అలవాటు నేర్పించాలి. శుభ్రమైన చేతులు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు కూడా తోడ్పడతాయి.

ఈ సమయాల్లో తప్పనిసరి

భోజనానికి ముందు, ఆహారం తయారు చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు, ముక్కు తుడుచుకున్న తర్వాత, జంతువులను తాకినప్పుడు, చెత్తను నిర్వహించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. చిన్నపిల్లలకు ఆహారం పెట్టే ముందు కూడా చేతుల పరిశుభ్రత పాటించాలి.

నేడు అవగాహన

వరల్డ్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా గురువారం జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

చిన్నారులకు నేర్పించాలి

చేతులు ఎలా శుభ్రం చేయాలో అనేకమందికి తెలియదు. నీళ్లలో పెట్టి శుభ్రం చేసుకున్నట్టు అనుకుంటారు. అలా కాదు. సబ్బుతో చేతులు ముందు భాగం, వెనుకభాగం, వేళ్ల సందులు, అరచేతి, మణికట్టు వరకు అర నిమిషం పాటు శుభ్రం చేసుకోవాలి. అప్పుడు మాత్రమే చేతులకంటుకున్న బాక్టీరియాలు పోతాయి. చిన్నారులకు నేర్పించాలి. అప్పుడే అనేక రకాల జబ్బులు దరిచేరవు.

– డాక్టర్ దివ్య, అసోసియేట్ ప్రొఫెసర్, సర్వజన ఆస్పత్రి, నెల్లూరు

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

- మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

ప్రసన్నకుమార్‌రెడ్డితో రామన్నపాళెం నాయకులు, యువకులు

కొడవలూరు: 'కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ నేపథ్యంలో అనేకమంది స్థానిక ఎన్నికల వేళ భారీగా వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ముందుకొస్తున్నారు' అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రామన్నపాళెం నుంచి నాయకులు, యువకులు భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరు నెల్లూరులోని మాజీ మంత్రి, ఆ పార్టీ పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో బుధవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమరంలో వైఎస్సార్‌సీపీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉలవపాటి శ్రీహరి, పానేటి వెంకటరమణయ్య, గంగపట్నం బుల్లయ్య (చిన వెంకయ్య), తలారి మధు, కల్లు ప్రసాద్, కందల విజయ్, ఉలవపాటి పవన్, టి.వెంకటేశ్వర్లు, మొలతాటి మురళి, పందిటి రవికుమార్, మనోజ్, నరేష్, శివ, నాగరాజు,మోహన్ తదితరులున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి పార్టీ పరిశీలకుడు వీరి చలపతిరావు, పార్టీ మండలాధ్యక్షుడు చిమటా శేషగిరి, రామన్నపాళెం గ్రామ అధ్యక్షుడు కాకి సుమన్, నాయకుడు కరేటి శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి జరిగి 45 రోజులు.. యువతి ఆత్మహత్య

కోట: వివాహం జరిగిన 45 రోజులకే ఓ యువతి ఆత్మహత్య చేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని కొత్తపట్నం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్‌కుమార్ బుధవారం వివరాలు వెల్లడించారు. పుదూరుకు చెందిన కె.గురుదేవి (21)ని కొత్తపట్నం గ్రామానికి చెందిన శివత్యాగరాజుతో ఆగస్ట్ నెలలో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. బీటెక్ ఫైనలియర్ చదువుతున్న గురుదేవి ని చదువు మాన్పించి పెద్దలు పెళ్లి చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమె మానసిక ఒత్తిడికి గురై మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో నెయిల్ పాలిష్ లిక్విడ్ తాగింది. అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు నెల్లూరుకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తల్లి సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

హెచ్చరిక ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాళెం గ్రామకాపురస్తుడున్నూ నా కక్షిదారుడున్నూ అయిన **గాలి సునీల్ కుమార్ S/o. లేట్ జనార్ధన్ రావు** నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఆయన **కోవూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో OS.No 220/2019** నెంబర్ను దస్తావేజులను రద్దు చేయమని కోరి గంధం వెంకట సుజన, బందెల జైసీ, గాలి వెంకట రమణమ్మ, గంధం వెంకట రావు మరియు బందెల రవీంద్ర(లేట్) నెల్లూరు టౌన్ మరియు నార్త్ రాజుపాళెం కాపురస్తులపై సివిల్ దావా వేసియుండి సదరు దావా పెండింగ్‌లో ఉన్న. శ్రీయుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతి వారి ఎదుట **W.P.S.R.No 10304/2026** ర్న పెండింగ్‌లో ఉన్నది. సదరు విషయము పై ప్రతివాదులు మరుగున పరచి దావా షెడ్యూలు దాఖల స్థిరాస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నారని నా కక్షిదారునికి తెలిసినది. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపినను నా కక్షిదారునికి బద్ధగించవన్ని మరియు అట్టి వారిపై చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని నా కక్షిదారుని తరపున రూఢీగా తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రి.డి. ఇలాక కోవూరు సబ్.రి.లో చేరిన కొడవలూరు మండలం, గండవరం గ్రామపంచాయితీ ఏరియా పట్టా నెంబరు 465, సర్వే నెంబరు 170-3 రు లోని య. 2.69 సెంట్ల వ్యవసాయ భూమి. **తూర్పు:** పొరుదల కాలువ **దక్షిణం:**P.T రంగ రాజన్ పొలం కొంత, దొరెడ్ల సత్యనారాయణ పొలం కొంత వరకు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం :**కాగోళ్ళు హరి పొలం

A. చెన్నయ్య L.L.B
అడ్వకేటు, కోవూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా.

క్లుప్తంగా

తూపిలిపాళెం తీరం అల్లకల్లోలం

- పది మీటర్లు ముందుకొచ్చిన సముద్రం


ఎగసిపడుతున్న అలలు

వాకాడు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మండల వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు సముద్రం అల్లకల్లోలంగా మారడంతో తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తూపిలిపాళెం తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. సంద్రం సుమారు 10 మీటర్లు మేర ముందుకు రావడంతో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో చేపల వేటను నిలిపివేశారు.

కండలేరులో 16.924 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 16.924 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. సత్యసాయి గంగ కాలువకు 133, లోలెవల్ కాలువకు 10, పిన్నేరు కాలువకు 5, మొదటి బ్రాంచ్ కాలువకు 7 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీలో కాపు మహిళల చేరిక

రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మహిళలు

కావలి: కావలి జనసేనకు చెందిన కాపు మహిళలు పలువురు బుధవారం ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో పార్టీలో చేరారు. 33వ వార్డుకు చెందిన జనసేన నాయకురాలు కొండదాసు శిరీష ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాపు సామాజికవర్గ మహిళలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ వార్డులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. 2024 ఎన్నికల సమయంలో అనేక అబద్ధపు హామీలిచ్చారన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను మోసం చేశారన్నారు. దీంతో అందరూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను, చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కావలిలో మెజారిటీ వార్డులను గెలుచుకోబోతున్నామని, అదే క్రమంలో చైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం సాధిస్తారన్నారు.

- జనసేనలో చేరి పార్టీ కోసం కష్టపడ్డామని, వారిది కపటప్రేమని అర్థమైందని శిరీష అన్నారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వం, మంచితనం చూసి పార్టీలో చేరామని వివరించారు. తెలుగుదేశం నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన పుట్టా శేషమ్మ మాట్లాడుతూ టీడీపీ పట్టణాధ్యక్షుడు తన పొలం విషయంలో మోసం చేశాడని చెప్పారు. ఆ విషయం ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డికి తెలిసి కూడా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పార్టీలో చేరేందుకు సహకరించిన వెంకట్రావు, కల్యాణి తదితరులకు ప్రతాప్ కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.120
సన్నవి : రూ.70
పండ్లు : రూ.40

ఆటో డ్రైవర్ హత్య కేసులో ముగ్గురి అరెస్ట్

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నెల్లూరు సిటీ: ఆటో డ్రైవర్ హత్య కేసులో ముగ్గురు నిందితులను నెల్లూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆర్‌టీడీ కాలనీకి చెందిన వరుణ్ అలియాస్ కర్ణ (27) ఆటో నడుపుతుంటాడు. అతడికి భార్య నాగమణి, ముగ్గురు పిల్లలున్నారు. వరుణ్ వివాదాలకు దూరంగా ఉంటాడు. ఈనెల 11వ తేదీ ఆ ప్రాంతంలోని మాతమ్మ గుడి వద్ద ఆటో బాడుగ విషయంలో మాట్లాడుతుండగా చెన్నైకి చెందిన పి.కృష్ణ, నాగరాజ్, కార్తీక్, మరో వ్యక్తి బైక్‌లపై వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆటో అడ్డుగా ఉందని, పక్కకు తీయాలని వారు వరుణ్‌కు చెప్పారు. అతను పక్కనుంచి వెళ్లమని సూచించాడు. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. కాసేపటికి వరుణ్ ఇంటికి వెళ్తుండగా నలుగురు వ్యక్తులు వెంబడించారు. అతను ఇంటి వద్ద ఆటో పార్కింగ్ చేస్తుండగా నాగరాజ్ రాయి తీసుకుని అద్దం పగులకొట్టి ముఖంపై దాడి చేశాడు. కృష్ణ కూడా గాజు ముక్కతో వరుణ్ ఛాతిపై పొడిచాడు. సమీపంలో ఉన్న భార్య, స్థానికులు కేకలు వేశారు. దీంతో నిందితులు ముందుకు వస్తే చంపేస్తామంటూ బెదిరించారు. వరుణ్‌ను వెంటాడి గాజు గ్లాసుతో పొడిచి హత్య కేసి పరారయ్యారు. వరుణ్‌ను హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ, నాగరాజ్, కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితులతో ఆర్‌టీడీ కాలనీలోని వరుణ్‌ను హతమార్చిన ప్రాంతంలోనే పోలీసులు కవాతు నిర్వహించారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పోలీసు
మాట్లాడుతున్న ఐజీ

నెల్లూరు(క్రైమ్): స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్లో ఆయన ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఎస్పీ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలు, రాజకీయ వివాదాలు, పరస్పర దాడులు జరిగిన ప్రాంతాలను పరిశీలించి సమస్యలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, గత ఎన్నికల కేసుల్లోని నిందితులను తక్షణమే బైండోవర్‌లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష, ఏఆర్ ఏఎస్పీ, డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank
నాయుడు పేట శాఖ,
ఓ.ఆర్.ఆర్. కాంప్లెక్స్, ఆర్ & బి గెస్ట్ హౌస్ దగ్గర, పాత జి.యన్.టి. రోడ్డు, నాయుడుపేట-524126, ఫోన్:97019 44997

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం విక్రయ నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నాయుడుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది. 31-10-2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **13.10.2026 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ.21,94,069/-** తేది. 14-10-2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు & వ్యయాలు అదనంగా వర్తిస్తాయి.

ఋణగ్రహీత: 1. బి.తేజస్విని, భర్త:బి.చంద్రశేఖర్ రెడ్డి (తనఖాదారు), ఫ్లాట్ నం. 401, బృందావనం రెసిడెన్సీ, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో, 4వ మైలు, మైపాడు రోడ్, నవలకుల తోట, నెల్లూరు-524002.
2. బి.చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి:బి.చిన్నప్ప, ఫ్లాట్ నం. 401, బృందావనం రెసిడెన్సీ, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో, 4వ మైలు, మైపాడు రోడ్, నవలకుల తోట, నెల్లూరు-524002.

తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు: షెడ్యూల్-ఏ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రేషన్ (గతంలో అల్లీపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నది), ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ (ఆంధ్రప్రదేశ్ చట్టం సం.25/1994 ప్రకారం) ఉన్న అల్లీపురం గ్రామం, సర్వే సం.103లో మొత్తం ఎకరా 10.46 సెంట్ల భూమిని, హైదరాబాద్ డి.టి.పి. వారి ఎల్.పి.నం.107/2015 ప్రకారం గృహ స్థలాలుగా మార్చి, "బృందావనం గార్డెన్స్" అనే పేరుతో రూపొందించిన ఆమోదిత లేఅవుట్ ప్లాన్‌లోని ప్లాట్ నం.104లో 58.145 అంకణాలు, ప్లాట్ నం.105లో 40 అంకణాలు కలిపి, మొత్తం 138.145 అంకణాలు లేదా 1105.16 చ.గజాల ఖాళీ స్థలం. **హద్దులు:** తూర్పు: ప్లాట్ సం.107-ఈ దిశలో కొలత 133అ.9అంగుళాలు, దక్షిణం:40అ.వెడల్పు లేఅవుట్ రోడ్డు-ఈ దిశలో కొలత 72అ., పడమర:40అ. వెడల్పు లేఅవుట్ రోడ్డు-ఈ దిశలో కొలత 142అ. 6 అంగుళాలు, ఉత్తరం: సర్వే నం.150లో లేఅవుట్ ప్లాట్లు-ఈ దిశలో కొలత 72అ. 7 అంగుళాలు.

పై హద్దులలో ఉన్న అల్లీపురం గ్రామం, సర్వే నం.103లో ప్లాట్ నం.104, 105 మరియు 106లకు సంబంధించిన మొత్తం 138.145 అంకణాలు లేదా 1105.16 చ.గజాల ఖాళీ స్థలంలో, అవిభాజ్యమైన 3.425 అంకణాలు లేదా 27.4 చ.గజాల స్థలం హక్కు, దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో సహా.

షెడ్యూల్-బి: "బృందావనం రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లోని 4వ అంతస్తులో ఉన్న నివాస ఫ్లాట్ నం.401, సాధారణ వినియోగ ప్రదేశాలతో కలిపి 1040చ.అ. విస్తీర్ణం కలిగి ఉంది. అలాగే, స్టిల్ట్ అంతస్తులో 70 చ.అ. విస్తీర్ణం గల కార్ పార్కింగ్ స్థలం కలదు. **హద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర: రూ.13,50,000/-, ధరావతు: రూ.1,35,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-, ఆస్తి ఐడి. IDIB6694853783

పై ఆస్తులపై ఋణభారాలు : **లేవు**

ఇ-వేలం తేది మరియు సమయం : 31-10-2026, ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్:8291220220. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు EMD స్టేటస్ కొరకు support.baanknet@psballiance.com కు ఈ-మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు, ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు: 82912 20220 ను సంప్రదించండి. https://baanknet.com నందు ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పై ఆస్తి ఐడి నెం.ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

తేది : 14.10.2026, ప్రదేశం: నాయుడుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ **Govt. సీట్స్ కలవు : GNM, పోస్టు B.Sc,** B.Sc నర్సింగ్, డిప్లొమ పారామెడికల్, B.Sc పారామెడికల్ మరియు M.Sc Govt.సీట్స్ కలవు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన Mobile No:63059 54496 / 90638 58185. [L-1257858]

PH.D ADMISSIONS

■ **In UGC Recognized Universities** Ph.D (Full-Time / Part-Time) - All Subjects- Guide Selection, Synopsis & Thesis Complete Support. Limited Seats Con: 8886111679 [T-1316164]

ONE SITTING

■ **For Disc. (Stu):** Ph.D, B.Tech, M.Tech, Diploma, MBA, MCA, MSC, BSC, BCA, BBA, Pharmcy, LLB, 10th, Inter. Contact : 9030030125. [T-1316165]

REAL ESTATE

■నెల్లూరు ఇస్కాన్ సిటీ దగ్గర NUDA Approved ప్లాట్ అంకణం 3లక్షల50వేలు & శ్రీహరి నగర్‌లో 3 కోట్లు బిల్డింగ్ అమ్మబడును. సంప్రదించండి: 77020 23359. [NA-11749]

■స్పాట్ క్యాష్ తో కనుపర్తిపాడు, పడారుపల్లి, బుజబుజ నెల్లూరు, కల్లూరుపల్లి, కాకుటూరు పరిసర ప్రాంతాల్లో అన్ని లేఅవుట్లలో ప్లాట్లు కొనబడును. 9849489529 [NA-24800]

■దసరా ఆఫర్ల ధమాకా ! 25 అంకణాల ప్లాట్ అసలు ధర రూ.10.50లక్షలు దసరా స్పెషల్ ఆఫర్ కేవలం రూ.10లక్షలే. 20 అంకణాల ప్లాట్ 11లక్షలు దసరా స్పెషల్ ధర కేవలం రూ.10లక్షలు మాత్రమే. సెల్: 9347169221. [NA-26832]

PLOT FOR SALE

■**OPEN PLOTS FOR SALE : Sri** Mahalaxmi Services Raju Bhavan, Near dist Court, Nellore. Contact : 9492465627, 9494998732. [NA-5920]

WANTED

■**Wanted Warden and Tutors** Salary Rs.12000/- + Food and Acomidation. Contact Number. 8499816075. [NA-11748]

■ **Required Telle-Caller's Qualifi**cations any Degree Babu Finserv, Office Location BV Nagar Nellore. Contact : 9652909850, 7995991029. [HA-10156]

■ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట(డేవిస్‌పేట),నెల్లూరు రూరల్. సంప్ర: 9100574129, 9866546060. [NA-5922]

సర్టిఫికేట్ పోయినది

వడ్డే వంశీ తేజ, తండ్రి. వడ్డే సుబ్బారావు, డోర్.నెం .26-10-1259/1. పడారుపల్లి, శిరోమణి నగర్ నెల్లూరు రూరల్. SPSR నెల్లూరు జిల్లా, A.P. నాకు చెందిన రోల్ నెం.2418102382 తో మార్చి - 2024 లో ఆంధ్రప్రదేశ్ మాధ్యమిక విద్యా మండలి వారు జారీ చేసిన "ఒరిజినల్ SSC మార్క్స్ మెమోరాండం-కమ్-పాస్ సర్టిఫికెట్" ఇంటి నుండి పడారుపల్లిలోని జిరాక్స్ షాపుకు బైక్‌పై వెళ్తుండగా పోయినది.ఎవరికైనా దొరికి ఉంటే పై అడ్రస్‌కు లేదా 6303064719 కు తెలియజేయగలరు.

CHANGE OF NAME& SURNAME

I, RAVILLA KISHORE S/o. Late BHASKAR, I inform to that my Son (Minor) name is RAAVILLA BABU (Old Name), Resident of D.No.27-2-1920, Gowd Hostel Center, Balaji Nagar, Nellore, SPSR Nellore District, AP. Hereby declare that I have changed my Son (Minor) name & Surname as RAVILLA MUNI CHANDRA SEKHAR (New Name).

CHANGE OF NAME

I, VIJAYA KUMAR AVULA (Old name), Resident of D.No.4-12-109, Mangapathi Naidu Nagar, Naidupeta, SPSR Nellore Dt, AP. Hereby declare that I have changed my name as AVULA VIJAY KUMAR (New name) S/o.AVULA KANNAIAH.

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం2వ వీధి, నెల్లూరు. 9246465433 [NA-26831]

■నెల్లూరులో ప్రముఖ బ్యాంక్‌నకు కలెక్షన్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ Reg. జీతం 16K to 20K వేమగుంటి అసోసియేట్స్. సంప్రదించండి. 6309309709. [N-806653]

■ Govt.సంస్థలో అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా మీ మండలాలలో అటెండర్స్, కంప్యూటర్ Op., జూనియర్ అసిస్టెంట్ జాబ్స్ కలవు. Q:SSC to Degree. 82979 22999. [T-2739]

■ సూళ్ళూరుపేటలో ప్రముఖ కాఫీ పరిశ్రమకు వర్కర్స్ కావలెను. రూమ్ & కాంటీన్ సౌకర్యం కలదు. ✆ 80961 61888, 80961 61777, 80962 62777 [B-1343204]

■ ప్రముఖ బ్యాంకుల నందు కాంట్రాక్ట్ పద్ధతిలో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ, జీ॥ 21k-29k వాట్సాప్ 9542408919 [SCA26014220]

■ **ZEPTO NELLORE -** ఉద్యోగ అవకాశాలు స్టోర్‌లో సెక్యూరిటీ గార్డులు మరియు పికర్స్ & ప్యాకర్స్ కావలెను. Cell : 9989154359 [HA-10174]

■**KTM బైక్ షోరూం నందు పనిచేయుటకు** అనుభవం కలిగిన సర్వీస్ అడ్వైజర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర॥ HDFC బ్యాంక్ ఎదురుగా వేదాయపాళెం నెల్లూరు. 70135 69269. [NA-1068]

CHANGE OF SURNAME & NAME

I, SALUNKE SANGEETHA MANOJ (Old name) W/o.SALUNKHE MANOJ, Resident of D.No.12-931, Giddangi Street, Chinna Bazaar, Nellore, SPSR Nellore Dt, AP. I Changed my Surname and name to SALUNKHE SANGITA MANOJ (New name) W/o.SALUNKHE MANOJ, Hence forth I will be Known as SALUNKHE SANGITA MANOJ.

డాక్యుమెంటు పోయినది

నేను, పొన్నూరు పొన్నూస్వామి, తండ్రి పేరు నటరాజ, నివాసం: డి.నెం.16/3/1843, నర్వేపల్లి కలువ కట్ట, హరనాథపురం, నెల్లూరు-524003, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 12/09/26న నేను నా ఇంటి నుండి నెల్లూరులోని హరనాథపురం వద్దకు జిరాక్స్ కొరకు బైక్‌పై వెళుతుండగా, నా పత్రం నెం. 652/2018 (ఎస్.ఆర్.ఓ., బుజ బుజ నెల్లూరు) పోగొట్టుకున్నాను. ఈ పత్రం ఎవరికైనా దొరికితే దయచేసి పై చిరునామాలో తెలియజేయండి.సెల్ : 9849978688.

డాక్యుమెంటు పోయినది

నేను, పొన్నూరు పొన్నూస్వామి, తండ్రి పేరు నటరాజ, నివాసం: ఇంటి నెం. 16/3/1843, సర్వేపల్లి కలువ కట్ట, హరనాథపురం, నెల్లూరు-524003, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 12/09/26న నేను నా ఇంటి నుండి నెల్లూరులోని హరనాథపురం వద్దకు జిరాక్స్ నిమిత్తం బైక్‌పై వెళుతుండగా, నా పత్రం నెం. 980/2016 (ఎస్.ఆర్.ఓ., ఆత్మకూరు, నెల్లూరు జిల్లా) పోగొట్టుకున్నాను. ఈ పత్రం ఎవరికైనా దొరికితే దయచేసి పై చిరునామాలో తెలియజేయండి. సెల్ : 9849978688.

■శాంతి ఫిషరీస్ LLP నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత. ఏదైనా డిగ్రీ, ఏరియా. నెల్లూరు ఒంగోలు గూడూరు. Exp. 1 or 2 years or Fresher. సంప్రదించండి. 98487 96775, 98486 50772, santhifisheries@gmail.com. [NA-11757]

■**Diagnostics centre నందు work** చేయుటకు experiance ల్యాబ్ టెక్నీషియన్స్ కంప్యూటర్ ఆపరేటర్స్, కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. Neuberg SS Diagnostics, Near Vijayamahal Gate, Nellore. Cell : 9100794331 [NA-3747]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.